సీపీఐ, సీపీఎం ప్రసార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర – విజయనగరంటౌన్ : కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు జరుగు ప్రసార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, తమ్మినేని సూర్య నారాయణ పిలుపునిచ్చారు. స్థానిక ఎల్బీజీ భవనంలో జరిగిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆరోపించారు. అన్నదమ్ముల వలె కలిసి ఉండాల్సిన ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు మోడీ, అమిత్ షా నాయకత్వం వహిస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణచివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరి ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని ,ప్రభుత్వ పరిశ్రమల్ని, ఓడరేవులను, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు ధారాదత్వం చేస్తున్నారన్నారు. ప్రజలు బ్యాంకుల్లో దాచుకున్న లక్షల కోట్ల సంపదను ఆదాని కుంభకోణం చేస్తే కనీసం ఏ రకమైన చర్యలు తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఆయనను వెనకేసుకొస్తుందని వారు చేసే అక్రమాలకు అండగా నిలుస్తుందని విమర్శించారు. నిత్యవసర సరుకులు దరలను ఎప్పటి కప్పుడు పెంచుతూ ప్రజలపై భారాలు మోపు తున్నారు అని తెలిపారు. గడిచిన ఎనిమిదేళ్ల కాలంలో నిరుద్యోగుల బ్రతుకులు అగాధంలోకి నెట్టబడ్డాయని, రైతులను, కార్మికులను, అన్ని తరగతి వర్గాలకు చెందిన ప్రజలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు విధానాలను రూపకల్పన చేస్తుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలకు, కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు పోరాటాలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం చలించకుండా దున్నపోతు మాదిరి వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ఈ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు సిపిఎం, సీపీఐ ఉమ్మడి ప్రసార కార్యక్రమానికి పిలుపునిస్తున్నాయని ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సానుభూతిపరులు ప్రజల యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.అశోక్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.లక్ష్మి, ఆర్ శంకర్రావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర – చీపురుపల్లి : ఈ రోజు చీపురుపల్లి పట్టణం ఆకులపేట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను చీపురుపల్లి జడ్పీటీసి వలిరెడ్డి శిరీష, సర్పంచ్ సుధారాణి, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువ నాయకులు బెల్లానవంశీ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు అందరికి మంచి జరుగుతుంది అని గత ప్రభుత్వం పరిపాలనలో వాళ్ల పార్టీ వాళ్ళకి పథకాలు, పనులు జరిగ్గో అని లంచాలతో పనులు జరిగేవి అని అన్నారు. జగన్ అన్న పాలనలో వాలంటీర్లు ప్రతి ఇంటికి వచ్చి అర్హులు అయిన వారికి పార్టీలకి అతీతంగా పథకాలు అందిస్తున్నారు అని, రూపాయి లంచం లేకుండా లబ్దిదారులకు బ్యాంక్ ఖాతాలో డబ్బులు వేస్తున్న ప్రభుత్వం ఈ దేశంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒకటే అని తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర – జామి : మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరగనుంది. ఎంపిపి సబ్బవరపు అరుణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని ఎంపిడివో ఎం.సతీష్ తెలిపారు. ఉదయం 11గంటలకు అధికారులంతా హాజరు కావాలని సూచించారు. అలాగే ఎంపిటిసిలకు, సర్పంచ్‌లకు ఆహ్వానం పంపించడం జరిగిందన్నారు.

వేసవి తాగునీటి సమస్యపై దృష్టి సారించాలి

జెడ్పీ సర్వసభ్య సమావేశంలో చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర – విజయనగరం : వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులకు ఆదేశించారు. సమావేశంలో తొలి అంశంగా వేసవిలో ప్రజల దాహార్తిని అందుబాటులో వున్న జలవనరులు తీసుకొవాల్సిన చర్యలపై చర్చించారు.అలాగే వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర శాఖల పరిధిలో. సమస్యలపై చర్చ జరిగింది. వైద్యారోగ్య రంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజలకు సత్వర సేవలందించాలని, వారిని అన్ని విధాలుగా సంరక్షించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లు ఎ. సూర్యకుమారి, నిశాంత్ కుమార్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, నెల్లిమర్ల, బొబ్బిలి, పార్వతీపురం ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, అలజంగి జోగారావు, జడ్పీ సీఈవో అశోక్ కుమార్, రెండు జిల్లాల అధికారులు, సభ్యులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, నెల్లిమర్ల, బొబ్బిలి, పార్వతీపురం ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, అలజంగి జోగారావు, జిల్లా పరిషత్ సీఈవో అశోక్ కుమార్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర – గజపతినగరం : ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని గజపతినగరం శాసన సభ్యులు అప్పల నరసయ్య అన్నారు మంగళవారం సాయంత్రం మండలంలోని కాలం రాజుపేట పంచాయతీ డోల పాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించారు ఇంకా సంక్షేమ పథకాలు అందని అర్హులు ఎవరైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుదు మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు వైసీపీ నాయకులు మండల సురేష్ కరణం ఆదినారాయణ పల్లి సంజీవరావు గ్రామ సర్పంచ్ గేదెల ఈశ్వరరావు స్థానిక నాయకులు జగదీష్ సురేష్ దేవుడు ఏనుగుల శ్రీనివాసరావు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

భూ సర్వే పనుల పరిశీలన

విశాలాంధ్ర – తెర్లాం : మండలంలో మంగళవారం జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకంలో భాగంగా తెర్లాం మండలంలోని వెలగవలస రెవెన్యూ గ్రామంలో జగనన్న భూ సర్వే రాళ్లను తహశీల్దార్ డీ.రాజేశ్వరావు వివిధ పొలాల హద్దుల్లో పాటించడం జరిగింది. ఈ రాళ్ల భూ సర్వే అనంతరము ఖచ్చితమైన హద్దులను నిర్ణయించిన విదప పాతించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ చేపాన సత్య నారాయణ, మండల సర్వేయర్ ఎం.వెంకటరమణ గ్రామ రెవిన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

సంతకం కోసం తిప్పలు

ఆతవ లక్ష్మి ఆవేదన

విశాలాంధ్ర – వేపాడ : మిషన్ వాత్సల్య పథకం దరఖాస్తు పై సంతకం పెట్టేందుకు సచివాలయ మహిళ పోలీస్లు తిప్పుతున్నారంటూ మండలంలోని పాటూరు సచివాలయ పరిధిలోని ముకుందపురం గ్రామానికి చెందిన ఆతవలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్యం కార్యక్రమం అనాథ పిల్లలకు,తల్లి గాని తండ్రి గాని లేని పిల్లలకు, తల్లిదండ్రులు విడాకులు తీసుకొని తండ్రి దగ్గర గాని తల్లిదగ్గర గాని జీవిస్తున్న పిల్లలకు ఈ పథకం ఒక వరం లాంటిది. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పథకంకు పెట్టుకున్న దరఖాస్తుపై సచివాలయ మహిళా పోలీసు సంతకం అవసరమై ఉంది. అయితే దరఖాస్తుపై సంతకం పెట్టాలని పాటూరు ఇన్చార్జ్ మహిళా పోలీస్ ను కోరగా నాకు సంబంధం లేదని చెబుతుందని లక్ష్మి ఆరోపిస్తుంది.దేవుడు వరమిచ్చిన పూజారి కరుణ లేకపోవడంతో పథకం పొందేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె అంటుంది.ఉన్నతాధికారులు స్పందించి సెలవు పై వెళ్లినటువంటి పాటూరు సచివాలయ మహిళా పోలీసు బాధ్యతలు ఎవరికైనా అప్పగించాలని కోరుతుంది. లిఈ విషయమై పాటూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్యను వివరణ కోరగాలిలి పాటూరు మహిళా పోలీసు ప్రసూతి సెలవు పై వెళ్లగా ఆమె బాధ్యతలను బొద్దాం మహిళా పోలీస్ కు అప్పగించినట్లు జిల్లా పోలీసు అధికారులు అంటున్నారని తెలిపారు.బాధ్యతలు అప్పగించినప్పటికీ కూడా మహిళా పోలీసు అభ్యంతరం వ్యక్తం చేయడం దారుణం అంటున్నారు.

రాజధాని లేని రాష్ట్రాన్ని చేసిన ఘనత సీఎం జగన్‌దే

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర – శృంగవరపుకోట : ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని, ఇలాంటి సీఎంగా చరిత్రలో మిగిలి పోతారని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఎద్దేవా చేశారు. ఎస్.కోట పట్టణంలోని శివాలయం వీధిలో టీడీపీ మంగళవారం నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకొని, రాష్ట్రాన్ని అప్పులమయం చేసేశారని విమర్శించారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ ధరల మోతలతో సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. మరి అదేవిధంగా ఈ వైసీపీ ప్రభుత్వం వలన ఉత్తరాంధ్ర ప్రజలకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేపోవడంతో వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎస్.కోట గ్రామ కమిటీ పార్టీ అధ్యక్షులు కె.మల్లీశ్వరరావు, పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), వార్డు మెంబర్ సరిపల్లి రామకృష్ణ, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర సెక్రెటరీ చెక్కా కిరణ్ కుమార్, ఐటీడీపీ నియోజకవర్గ సెక్రెటరీ అనకాపల్లి చెల్లయ్య, మాజీ ఎంపీటీసీ బిశెట్టి అరుణ, మాజీ ఎంపీటీసీ గొర్ల కన్నతల్లి, టీడీపీ సీనియర్ నాయకులు మోపాడ చిన్నికృష్ణ, సిండికేట్ సుబ్బారావు, కరివేపాకు రాజు, మణికంఠ, గనివాడ బంగారు నాయుడు, గనివాడ పైడిరాజు, సురేష్, వసంత సత్యారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర – విజయనగరంటౌన్ : నగరంలో ప్రారంభ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం 14వ డివిజన్లో 42.90 లక్షల రూపాయలతో చేపట్టిన నిర్మాణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభోత్సవాలు చేశారు. ఆయన రాకను పురస్కరిం చుకొని స్థానికులు, నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలి కారు. టపాసులు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పూలమాలలతో సత్కరించారు. మహిళలు హారతులు పట్టారు. పులిగెడ్డ వారి వీధిలో 9.95 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారిని ప్రారంభించారు. ఆ తర్వాత 23 లక్షల రూపాయలతో చేపట్టిన డాగ్ షెడ్ రోడ్డు ను ప్రారంభించారు. అనంతరం కుమ్మర వీధిలో 9.95 లక్షల రూపాయలతో చేపట్టిన రహదారులను ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకువచ్చారు. ప్రారంభోత్సవాల అనంతరం డివిజన్ కార్పొరేటర్ ఎస్‌వివి రాజేష్, జోనల్ ఇంచార్జ్ ముచ్చు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు శంకుస్థాపన వారోత్స వాలుగా, పూర్తయిన పనులు ప్రారంభించేందుకు ప్రారంభ వారోత్సవాలుగా చేపడుతూ నగరమంతా అభివృద్ధిని చేసి చూపిస్తున్నారన్నారు. తమ డివిజన్లో సుమారు 43 లక్షల రూపాయలతో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్లనాటి సమస్యలను పరిష్కరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అంతేకాకుండా నగరంలో ప్రధాన జంక్షన్ల అభివృద్ధితో పాటు ప్రజల కనీస మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి దేవి, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, కాళ్ళ సూరిబాబు, జి.శ్రీనివాసరావు, ఇసరపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపిస్తాయి : ఉపముఖ్యమంత్రి రాజన్నదొర



విశాలాంధ్ర – మెంటాడ : వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయినిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పేర్కొన్నారు. మంగళవారం సాయింత్రం మెంటాడ గ్రామంలో మా నమ్మకమే నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి జగనన్న పథకాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అలాగే పిట్టాడ, చింతలవలస,కైలాం, చల్లపేట, కొంపంగి, మీసాలపేట గ్రామాల్లో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు సమస్యలపై వినతులు అందజేసారు. గ్రామాలలో ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, జెడ్పీటీసీ అధికార ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు,వైస్ ఎంపిపి సారిక ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ, మండల వైసిపి సచివాలయ కన్వీనర్ కనమెరక త్రినాథ్, వైసిపి నేతలు పతివాడ విశ్వేశ్వరరావు, త్రినాథరావు, సిరిశెట్టి నారాయణరావు, రెడ్డి రాజప్పలనాయుడు, బాయి అప్పారావు, చొక్కాపు సన్యాసి నాయుడు పాండ్రంకి సన్యాసిరావు, పతివాడ గోవింద తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

తోణాం పాఠశాలకు రూ.2 లక్షలు విలువ చేసే పరికరాల వితరణ

యస్‌జిఎక్స్ మినరల్స్ సేవలను కొనియాడిన స్థానిక నాయకులు

విశాలాంధ్ర – సాలూరు రూరల్ : మండలంలో తోణాం పంచాయతీ పూతికవలస గ్రామం వద్ద ఉన్న యస్‌జిఎక్స్ మినరల్స్ కంపెనీ వారు తోణాం ఆశ్రమ పాఠశాలకు 2లక్షల విలువ చేసే పరికరాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మువ్వల. ఆదయ్య, జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి దండి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ యస్‌జి ఎక్స్ మినరల్స్ వారు గిరిజన గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని కొనియాడారు. మైనింగ్ త్రవ్వకాలు వలన స్థానిక గిరిజనులకు ఉపాధి లభిస్తుందన్న సదుద్దేశంతో 2014 లో మైనింగ్ నిర్వహణకు పంచాయతీ తీర్మానం ఇవ్వడం జరిగిందన్నారు.ఉపాధి కల్పనతో పాటు స్థానిక గిరిజనులకు ఉపయోగ పడేలా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తోణాం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలకు కుర్చీలు, బెంచీలు, ప్రింటర్, కంప్యూటర్, ఆడియో పరికరాలను అందజేశామన్నారు. వీటి విలువ 2 లక్షల రూపాయల పై చిలుకు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో ఎటిడబ్లూఓ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింహాచలం, వార్డెన్ మువ్వల లచ్చయ్య యస్‌జిఎక్స్ మినరల్స్ సిబ్బంది సుధాకర్ తదితరులు హాజరయ్యారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : తహశీల్దార్ రాధాకృష్ణ



విశాలాంధ్ర – కొమరాడ : వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని తహశీల్దార్ సిహెచ్ రాధాకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద కేర్ జిల్లా గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా పాఠశాల ఆఫీస్ రూమ్‌లో ప్రధానో పాధ్యా యులు వెంకటరావుతో పలు విషయాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం పిల్లలకు పెడుతున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సిహెచ్ రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయని అలాగే గత నెలలో ప్రతి విద్యార్థికి రాగి జావా అందించాలని పిల్లలకు పెడుతున్న భోజనం ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వం పోషకాహారం అందించేందుకు మెనూ ప్రకారం పెట్టాలని ఆదేశాల మేరకు మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. భోజనం విషయంలో మెనూ అమలు చేయకపోతే ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేస్తామని తెలిపారు. ఈయనతో పాటు ప్రధానోపాధ్యాయులు వెంకటరావు వీఆర్వో రాఘవ, రీ సర్వే డిటి ఉన్నారు.

గుచ్చిమి, జోగమ్మపేట, మరిపివలసలో 'జగనన్నే మా భవిష్యత్తు'

విశాలాంధ్ర – సీతానగరం : మండలంలోని గుచ్చిమి, జోగమ్మపేట, మరిపివలస, సూరమ్మపేట, చిన్నారాయుడుపేట గ్రామాల్లో మంగళ వారంనాడు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్ర మంను నిర్వహించారు. అయా గ్రామంలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలను ముందుగా వివరించారు. అలానే ప్రతీఇంటి వద్ద ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని , సంక్షేమ పథకాలను వివరించి వారి ఆమోదం పొందిన తరువాత డోరుపై జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్ ను మరియు ఫోన్ పై స్టిక్కర్ను అతికించి వారితో కలిసి ఫోటో దిగారు. రానున్న సాధారణ ఎన్నికలలో ముఖ్య మంత్రి వైఎస్ జగ్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు అంతా కలిసికట్టుగా పనిచేద్దామని తెలిపారు. వైఎస్ జగ్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందారని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, మాజీ ఎంపీపీ బొంగు వరలక్ష్మి, గుచ్చిమి సర్పంచ్ మర్రాపు ధనం, ఉప సర్పంచ్ రెడ్డి రమణ మూర్తి ఎంపీటీసీ జగదీష్, అప్పల నాయుడు, మన్మధరావు, పోల ఈశ్వరనారాయణ, కె.శ్రీనివాసరావు, సర్పంచ్ చిట్టపుడి సాంబన్నదొర, సహకార సంఘం అధ్యక్షుడు మండల త్రినాథ్, కన్వీనర్లు, నాయకులు, గృహ సారథులు,వాలంటీర్లు, వైఎస్సార్సీపీ అభిమానులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

విశాలాంధ్ర – సీతానగరం : బలిజిపేట మండలం మిర్తివలస గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రాధాకృష్ణుల గుడి నిర్మాణానికి 50వేల రూపాయల విరాళంను ప్రకటించి దానికి సంబంధించిన చెక్కును మండల టీడీపీ సీనియర్ నాయకులు వాడాడ రాము గ్రామస్తులకు అందజేసారు. మంగళవారం గ్రామానికి వెళ్లి మాజీ సర్పంచ్ సాలీల రామారావు, గ్రామస్తులకు విరాళం చెక్కును అందజేశారు. రామును గ్రామస్తులు, మండల టీడీపీ నాయకులు అభినందించారు.

దాసుపేటలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర – దత్తిరాజేరు : మండలంలో గల దాసు పేట గ్రామంలో పశు వైద్యాధికారి అవినాష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరంను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 86 పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత కృత్రిమ గర్భధారణ ఈ నెల నుండి జూలై 31 వరకు పాడి పశు వులుకు యద ఇంజక్షన్లు వేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి కాలంలో పశువులను సాయంత్రం వేళలో మాత్రమే మేత కొరకు బయటకు తీసుకువెళ్లాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీఓ నవ్యకు ఘన సన్మానం



విశాలాంధ్ర – సీతంపేట : సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బి.నవ్య సుమారు రెండు సంవత్సరాలు పాటు విధి నిర్వహణలో తనకంటూ ఒక ఐడెంటిటీని ఫాలో అవుతూ అభివృద్ధి పథంలో గిరిజనులకు సేవలు అందిస్తూ మంచి పిఓగా పేరు ప్రఖ్యాతులు సంపాదించడం ఎంతో గర్వకారణం అని సన్మాన కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు, ఎమ్మెల్యే కళావతి, సబ్ కలెక్టర్ నూరుల్ కమల్ ప్రశంసించారు. ఉపాధి మరియు శిక్షణ సంచాలకులుగా ప్రమోషన్ పై వెళ్లడం ఎంతో సంతోషమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈఈ జి.మురళి, డిడి నగేష్, ఎడ్యుకేషనల్ ఓ ఎస్ డి ఎం యుగంధర్, డిపిఓ సతీష్ కుమార్ అన్ని శాఖల అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద, నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారభేరి

విశాలాంధ్ర – బెలగాం : బిజెపి మతోన్మాద, కార్పొరేట్ అనుకూల, నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 14 నుండి 31 వరకు సిపిఐ, సిపిఎంల ఆధ్వర్యంలో ప్రచారభేరిని నిర్వహిస్తున్నట్లు 14వ తేదీన అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రారంభిస్తున్నట్లు సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు కూరంగి మన్మధరావు, రెడ్డి వేణులు మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్ ఇవ్వకుండా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, రాష్ట్రానికి ద్రోహం చేసే విదానాలపై సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో రాజకీయ ప్రచారం ఏప్రిల్ 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు ఈసందర్భంగా వారు గోడ పత్రికలను విడుదల చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ మోడి నిరంకుశ చర్యలను ఖండించాలని ప్రచార బేరి యాత్రలో ప్రజలంతా పాల్గొనాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు బిజెపి రాష్ట్రానికి నష్టం చేసే చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ఏప్రిల్ 14న రైతు బజార్ కూడలి సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభించి 30 వరకు పాదయాత్రలు, సభలు సమావేశాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొత్స మోహన్, కూరంగి గోపినాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యమ్మల మన్మధరావు, వి. ఇందిరా, జిల్లా కమిటీ సభ్యులు గొర్లి వెంకటరమణ, కె. రామస్వామి పాల్గొన్నారు.

విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు

విశాలాంధ్ర – పార్వతీపురం టౌన్ : ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యార్థుల్లో ఆహార లోపం తలెత్తకుండా పోషక విలువలు పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. పట్టణంలో పర్యటించి స్థానిక సంకావీది అంగన్వాడీ కేంద్రం, జిల్లా పరిషత్ సంస్కృతోన్నత పాఠశాల, గ్రామ సచివాలయాన్ని మంగళవారం పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో జగనన్న గోరుముద్ద పథకం అమలును, సరుకుల నిల్వ రికార్డుల నిర్వహణ ను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. వండిన వంటకాల స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. రికార్డులు నిర్వహణ సక్రమంగా లేకపోవడాన్ని గమనించి సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలకు మెమోలు జారీ చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాస రావు ను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలని అన్నారు. కేంద్రంలోని చిన్నారులు చీకటిలో ఉండడాన్ని చూసి కారణాలను ప్రశ్నించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ లేదని తెలపగా ఇటువంటివి మరలా పునరావృతం కాకూడదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంత మంది గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్నది వివరాలను ఆరా తీశారు. రక్తహీనత లోపం తలెత్తకుండా బలవర్ధకమైన ఆహారాన్ని సక్రమంగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విద్యా రంగం అంటే అమితమైన ప్రేమ ఉందన్నారు. పేద వర్గాల పిల్లలు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా దీవెన వంటి బృహత్తర పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. పథకాల అమలు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు జరిగేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. లోపాలను సరిదిద్దుకుని ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేతిరెడ్డి విజయ గౌరీ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వి.సూర్య నారాయణ, జీసిసి డివిజనల్ మేనేజర్ వి.మహేంద్ర కుమార్, విద్యా శాఖ సహాయ సంచాలకులు రామ జ్యోతి, సీతానగరం మండల విద్యాధికారి సూర్య దేముడు, ఆహార భద్రత అధికారి పోదూరి వెంకట రమణ, కొమరాడ సిడిపిఒ జీ.సుగుణ కుమారి, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.శ్రీనివాస రావు, పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర – బెలగాం : గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి పూర్తి స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు అన్నారు. ఈ మేరకు ఆయన గుచ్చిమిలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో కార్యక్రమానికి ముందురోజునే ప్రణాళిక వేసుకొని ప్రజలందరికీ తెలియజేయాలని, అదేవిధంగా గ్రామంలో దీర్ఘ కాలిక రోగులు, గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులు, కదలలేని స్థితిలో ఉన్న రోగులు, సాధారణ అనారోగ్య లక్షణాలు గలవారు ఇలా ఎంతమంది ఉన్నారనే నివేదికలను సిద్ధం చేసుకోవాలని తద్వారా పూర్తి స్థాయిలో వైద్య సేవలను అందించ వచ్చని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. క్రమేణా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం మరింత పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారిణి ఉషారాణి, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది దుర్గాప్రసాద్, ప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో జోరందుకున్న 'జగనన్నే మా భవిష్యత్తు'

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని దాదాపు అన్ని గ్రామపంచాయతీలో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టి రాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, ఎంపిపి బలగ శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ బాబ్జి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పోల ఈశ్వరనారాయణ, మాజీ సిడిసి ఛైర్మన్ నడిమింటి రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీలు అంబటి కృష్ణంనాయుడు, తెంటు వెంకట అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కొట్నానరత్నాకర్, మండల వైఎస్ఆర్సీపీ నేతలు ఆర్వీ పార్థసారథి, గాజాపు శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి సూర్యనారాయణ తదితర మండల నాయకులు తెలిపారు. పెదఅంకలం గ్రామంలో ఎంపిపి బలగ రవనమ్మ, లచ్చయ్యపేటలో జెడ్పీటీసీ బాబ్జి, కాసాపేటలో తెంటు వెంకట అప్పలనాయుడు, చినభోగిలి, బక్కుపేట, తామరకండి, గెడ్డలుప్పి, కోట సీతారాంపురం, గాదెలవలస, జానుమల్లు వలస, సుభద్ర సీతారాంపురం, పెదబోగిలి, అప్పయ్యపేట, బుద్ధిపేట, నిడగల్లు, ఇప్పలవలస, పావమ్మవలస, కొత్తవలస, అంటిపేట, బూర్జ, కృష్ణరాయపురం, పనుకుపేట, దయానిధిపురం, లక్ష్మిపురం, బల్ల కృష్ణాపురం, బగ్గందొరవలస తదితర గ్రామాల్లో మంగళవారంనాడు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంను నిర్వహించారు. అయా గ్రామంలోని ప్రజల ఇళ్లకు వెళ్లి వారిని నేరుగా కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వం వచ్చాక చేకూరిన లబ్ధి, పొందిన ప్రయోజనాలను వివరించారు. రానున్న సాధారణ ఎన్నికలలో ముఖ్య మంత్రి వైఎస్ జగ్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు అంతా కలిసికట్టుగా పనిచేద్దామని తెలిపారు. వైఎస్ జగ్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందినసర్పంచులు, ఎంపీటీసీలు, కన్వీనర్లు నాయకులు, గృహ సారథులు,వాలంటీర్లు, వైఎస్సార్సీపీ అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీకీ మద్దతు ఇవ్వండి : గర్బాపు ఉదయభాను

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని గెడ్డలుప్పి, కొత్తవలస గ్రామాల్లో ఉపాధి హామీ వేతనదారులను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని మళ్లీమంచి రోజులు రావాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు సహకారాన్ని అందించి తెలుగుదేశంపార్టీనీ గెలిపించాలని టీడీపీ సీనియర్ నాయకుడు గర్బాపు ఉదయభాను కోరారు. మంగళవారం ఆయన ఉపాధి హామీ పథకం వేతన దారులను కలిసి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం, మంచి రోజులు రావాలంటే రానున్న సాధారణ ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండని విజ్ఞప్తి చేశారు.

ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించండి : బేబినాయన

విశాలాంధ్ర - తెర్లాం : బొబ్బిలి నియోజకవర్గం లో ఉన్న ప్రతి గ్రామ ఓటర్ల జాబితాలను, గ్రామ కార్యకర్తలు క్షుణ్ణంగా పరిశీలించాలని బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బేబీ నాయన అన్నారు. గ్రామాల్లో ఉన్న ఓటర్ల జాబితాలను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని వారన్నారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉందని, ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తెంటు. లక్షంనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలను వైయస్ఆర్ ప్రభుత్వం భయభ్రాంతులను చేసిందని, ప్రజలు ఈ నాలుగు సంవత్సరాలు చేసిన అభివృద్ధి గురించి తెలుసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ వెంకట్ నాయుడు, మాజీ ఎంపీపీ ఎన్ వెంకటేశ్వరరావు, బి సింహాచలం, యుగంధర్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

13న చెట్లు వేలం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల జగన్నాథపురం వద్ద మంచినీటి ట్యాంక్ ఆవరణలో వున్నటువంటి చెట్లను అనగా టేకు -7, పనస-1 అమ్ము నిమిత్తం ఈ కార్యాలయ ఆవరణలో ఈ నెల 13 గురువారం సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని కావున ఆశక్తి గల వారు సదరు వేలం పాటనందు పాల్గొనవలసినదిగా పార్వతీపురం మునిసిపల్ కమీషనర్ కోరారు. వేలం పాట వివరాల కొరకు కార్యాలయం పని గంటలలో సంప్రదించవలసినదిగా తెలిపారు.

ఆలుగుబిల్లి గ్రామంలో కుటుంబ ఆరోగ్య సర్వే

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండల పరిధిలో గల ఆలుగుబిల్లి గ్రామంలో సిగ్మా రీసెర్చ్ కన్సల్టెన్సీ వారు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో భాగంగా మంగళవారం గ్రామంలోని 300 ఇళ్లను సర్వే చేసారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాపులేషను సంస్థ అయిదేళ్లకు ఒకసారి ఇలా సర్వే నిర్వహిస్తారని కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జి.లావణ్య తెలియజేసారు. ఈ సర్వే ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలు గుర్తించడం సాధ్యపడుతుందని చెప్పారు. అలాగే గుర్తించిన ఆరోగ్య సమస్యలను నమోదు కూడా చేస్తున్నామని ఆరోగ్య సిబ్బంది వెల్లడించారు. టీమ్ సూపర్ వైజర్ ఎ.పార్థసారథి, సిబ్బంది బి.విశ్వనాథ్, కె.గోపి వారి ఆధ్వర్యములో ఆలుగుబిల్లి ఏ.ఎన్.ఎం భాగ్యలక్ష్మి, బంగారమ్మ, సింహాచలం సర్వేకు సహకారమందించారు.

జోరందుకున్న ఉపాధి పనులు.. ఆనందంలో వేతనదారులు

విశాలాంధ్ర - మెంటాడ : మండలకేంద్రమైన మెంటాడలో ఉపాధి పనులు ఊపందుకున్నాయి. అనంత సాగరంలో పనులు చేపట్టిన 754 జాబ్ కార్డులు వుండగా 837మందికి డిమాండ్ ఇవ్వగా 656 మంది హాజరు కావడం పనులపై ఎంత మక్కువ వుందో వేతనదారులు హాజరు బట్టే అవగతం అవుతుంది అని సందేహం లేదు. పనుల విషయంలో ఉపాధి సిబ్బంది, సచివాలయ కార్యదర్శి పని చేస్తుంది ప్రదేశంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలపై వేతన దారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సువ్వాడ గౌరి నాయుడు, ఉపాధి మేట్‌లు, వేతనదారులు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం నియోజకవర్గ కేంద్రం తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో పార్టీ ఇంచార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూల్టే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, అరుకు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కిమిడి రామరాజు, మాజీ సర్పంచ్ వెంపటాపు భారతి, కర్రక కళావతి జానకమ్మ బల్ద రామకృష్ణ త్రినాథ మహేష్ అజీత్ శ్రీనివాసరావు రాజేష్ సంతోష్ , సింహాచలం మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తికి తీవ్ర అస్వస్థత

విశాలాంధ్ర - రేగిడి : విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలస మండలం చిన్న చిర్లాం గ్రామానికి చెందిన కుప్పిలి ప్రసాద్ 36సం మంగళవారం స్నానం చేయడం కోసం బుడిటిపేట వెళ్ళే మార్గంలో ఉన్న చెరువు లో దిగి మునిగి ప్రాణాలు మీదకు తెచ్చుకున్నారు. విషయము గమనించిన స్థానికులు బయటకు తీసి 108 కు సమాసారం ఇవ్వగా రేగిడి 108 సిబ్బంది సంఘటనా స్థలానికి హుట హుటిన చేరుకొని పేషంట్ కి ఈఎంటి మీసాల ఈశ్వరరావు సిపిఆర్,ప్రధమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రాజాం జిఎంఆర్ కేర్ ఆస్పత్రిలో చేర్చారు. 108 సిబ్బంది మీసాల ఈశ్వరరావు, గర్భాపు నారాయణరావు ఉన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - బొబ్బిలి : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడైన జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో సతారా జిల్లాలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారని తెలిపారు. స్త్రీలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన మహా నీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సుభిక్షమైన పరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు ఇంచార్జ్ సుంకరపల్లి వాసంతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం : మన్యం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే 197వ జయంతిని మంగళ వారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆనాటి మహనీయుల ఆలోచనలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్. కృష్ణ,జిల్లా సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి ఎస్.సాంబయ్య, మన్యంజిల్లా జెఏసి అధ్యక్షులుజి. శ్రీరామ్మూర్తి, అధికారులు, బిసి సంక్షేమ శాఖ వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం క్రైమ్ : అట్టడుగు వర్గాల అణిచివేతకి వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన గొప్ప యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. జ్యోతిరావు పూలే 196 వ జయంతి సందర్భంగా కలక్టరేట్ వద్ద గల జ్యోతి రావు పూలే విగ్రహానికి మంగళవారం పార్టీ నాయకులతో పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ పూలే మరణించే దాకా నిమ్న వర్గాల హక్కుల కోసం,స్త్రీల సాధికారత కోసం ,రైతుల కోసం చేసిన ఉద్యమాలను చరిత్రలో విలువ కట్టలేమని, సమాజంలోని అన్ని అనర్థాలకు మూలాలు విద్య లేకపోవడమేనని బలంగా నమ్మిన పూలే, విద్యకు దూరంగా ఉన్న మహిళలు కోసం 1848లో పూనా బడేవాడలో మొట్ట మొదటి బాలికల పాఠశాల స్థాపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రతినిధి అల్లంశెట్టి నాగభూషణం, నగర అధ్యక్షుడు తాట్రాజు రాజారావు, కార్యదర్శి వి.ఎల్.ఎన్.రాజు, పొలుపర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం క్రైమ్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సమాజంలో పేరుకుపోయిన అసమానతలు నిర్మూలన కోసం అలుపెరిగిన పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలేని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.చిట్టిబాబు అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ సంఘ సంస్కర్త, సామాజిక వివక్షతల మధ్య బానిసలుగా వున్న శూద్ర వర్గాల కోసం పోరాడిన సామాజిక విప్లవ కారుడు, పేద వర్గాలకు మహాత్ముడు అని అన్నారు. శూద్రులు చదువుకోలేని రోజులలో, ఎస్సీ, ఎస్టీ, బీసీ వంటి శూద్ర వర్గాలకు విద్యను మహనీయుడని పేర్కొన్నారు.విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆలోచించి విద్యాలయాలను నెలకొల్పి, స్త్రీలకు విద్య నిషేధించిన రోజుల్లో తన సొంత భార్య సావిత్రీబాయి పూలే కు విద్య నేర్పి, బాలికల కోసం చదువు చెప్పే ఉపాధ్యాయునిగా తీర్చిదిద్ది నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా అధ్యక్షులు రాయి ఈశ్వరరావు, ఏపి జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జామి కృష్ణ, 'మిక్కీ' సంస్థ జిల్లా అధ్యక్షులు జొన్నాడ చిన్నారావు, దళిత బహుజన శ్రామిక మహిళా కన్వీనర్ పీరుబండి, గృహకార్మికుల జిల్లా కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి, ప్రతినిధులు రాజాన వెంకటలక్ష్మి,బొత్స రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : మహాత్మ జ్యోతిరావుపూలే జీవితం అందరికీ ఆదర్శమని జనసేన నాయకులు గురాన అయ్యలు పేర్కొన్నారు. స్థానిక జీ.ఎస్.ఆర్ హోటల్ సమావేశ మందిరంలో జనసేన ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ దేశంలో కులవివక్ష, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన తొలి వ్యక్తి పూలే అని కొనియాడారు.శతాబ్దాల నాడే అణగారిన వర్గాల కోసం, స్త్రీ విద్య కోసం చిత్తశుద్ధితో ముందుకు వెళ్లిన జ్యోతిరావు పూలే చూపిన మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు. జ్యోతిబా పూలే ప్రజల హృదయాల్లో నేటికీ నిలిచి ఉన్నారని కొనియాడారు. వారి ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. సమన్యాయ సత్యశోధకులైన మహాత్మా పూలే చెప్పిన మాటలను వల్లె వేయడం కాకుండా వాటిని ఆచరించి చూపించడం జనసేన పార్టీ విధివిధానాల్లో భాగమని తెలియజేశారు. జన సేన మూల సిద్ధాంతాల్లో ఒకటైన కులాలను కలిపే ఆలోచనా విధానం.. పూలే ఆలోచనలకు దగ్గరగా ఉండే సూత్రమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదాడ మోహన రావు, రవితేజ, త్యాడ రామకృష్ణారావు, ఎంటి రాజేష్, ఎమ్ .పవన్ కుమార్, అప్పలనాయుడు, భార్గవ్, చందూ, సురేష్, హిమంత్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గదుల వెంకటరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కల లుగన్న సమ సమాజము రావాలంటే రాజకీయ అధికారము ఒక్కటే ఏకైక మార్గమని తెలిపారు. అన్ని వ్యవస్థలకు మూలమైన రాజకీయ వ్యవస్థ ఏ వ్యక్తి చేతిలో ఉంటుందో ఆ వ్యక్తి జాతి ప్రజలు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎం నాగభూషణం, బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు రామారావు, కార్యదర్శి ఎస్ ఎస్ రెడ్డి, రవి, వేణు, శ్రీనివాసులు రెడ్డి, మొదలగు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్ : జ్యోతిరావు పూలే గొప్పసంఘ సంస్కర్త అని మున్సిపల్ కమిషనర్ జే.రామ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 197 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో పట్టిపీడిస్తున్న అంటరానితనాన్ని అస్పృశ్యత, అసమానతలను తొలిగించుటకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసి సంఘ సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. మహిళలపై వివక్షత పూర్తిగా తొలిగించి వారు కూడా చదువుకోవాలని భావించి ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి, పునాది వేసింది పూలే అని గుర్తుచేశారు. దేశంలోనే మొట్ట మొదటిగా తన భార్యను చదివించి, ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన ఘనత మహాత్మా జ్యోతి రావు పూలేకి దక్కుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ప్రణాళిక, ఇంజనీరింగ్ పారిశుద్ధ్య పరిపాలన విభాగ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెలగాం : మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా స్థానిక బెలగాం సుందరయ్య భవనంలో మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సాంఘీక విప్లవకారుడని, హిందూ సమాజంలో శతాబ్దాలుగా నిస్సహాయులుగా పడి ఉన్నవారి కోసం జీవితమంతా శ్రమించిన త్యాగశీలి అని, అట్టడుగు వర్గాల ప్రజల గురించి, దీనదశలో ఉన్న రైతుల గురించి, కార్మికుల గురించి, నిస్సహాయ స్థితిలో ఉన్న స్త్రీల గురించి ఆలోచించి వారి హక్కులకై పోరాడి వారికి స్వేచ్ఛ స్వతంత్రం కల్పించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, గొర్లి వెంకటరమణ గిరిజన సంఘం నాయకులు కె. రామస్వామి, శ్రామిక మహిళ నాయకులు వి. ఇందిరా, వి. చిన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం : స్థానిక టీడీపీ పార్టీకార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని మంగళవారం నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. రఅటువంటి మహనీయుల ఆలోచనలకు అనుగుణంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు, మాజీ ఏఎంసి చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు దొగ్గ మోహనరావు, ఉదయభాను, సీతానగరం పార్టీ అధ్యక్షులు కొల్లి తిరుపతిరావు, కోలా బాబు, తాతపూడి వెంకటరమణ, బడే గౌరునాయుడు, బోను దేవీచంద్ర మౌళి, నారాయణరావు, కెంగువ సుధీర్, బంకపల్లి రవికుమార్, కోలా వెంకటరావు, సిరిపురపు భాస్కరరావు, తాన్న ప్రసాద్, గొంగాడ రామమూర్తి, మరిశర్ల కార్తీక్ నాయుడు, శంబంగి తిరుపతిరావు, బేత లక్ష్మణరావు, మరియదాస్, జాగాన రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : మంగళవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా రవాణా అధికారి కే శ్రీనివాసరావు , పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం, సంఘ సంస్కర్త,స్వాతంత్ర సమరయోధుడు కులం గోడలను పెకిలించేందుకు, వివక్షతను రూపు మాపేందుకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఏ శ్రీనివాసరావు, సీఏ ఆదినారాయణ, సూపర్వైజర్లు యూనియన్ నాయకులు, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు

సీతానగరం: మండలంలోని గెడ్డలుప్పి కూడలిలోఉన్న కృషి విద్యా నికేతన్ లో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని మంగళ వారం నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి కరెస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, సిబ్బంది, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎన్నో సంస్కరణలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : బిసిల ఆశాజ్యోతి మహనేత జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారంపట్టణంలో కలెక్టర్ ఆఫీస్ ప్రాంతంలో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డి పావనీ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి పావనీ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల వారి సంక్షేమం, అభివృద్ధికి, మహిళల విద్యా విధానంలో ఉన్నత మార్పులకు నూతన ప్రణాళికలు రూపొందించి మహిళా విద్యా, అభ్యుదయానికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు మన లిజ్యోతిరావు పూలేలి అని కొనియాడుతూ ఆయన ఆశయాలు సాధనకై మన భారత ప్రధాని శ్రీ నరేందర్ మోడీ నాయకత్వంలో భారతీయ జనతాపార్టీ నిరంతరం కృషి చేస్తూందనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగెల అచ్యుత హరనాథ్, ఉపాధ్యక్షులు ఇప్పిలి కొండ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షులు గండికోట శాంతి, పద్మ, సోషల్ మీడియా కన్వీనర్ మజ్జి రామారావు, నార్త్ జోన్ అధ్యక్షులు ఇమంది సుధీర్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

వంగర : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ఎనలేని సేవలం దించారని పలువు రువక్తలు కొనియాడారు. వంగర మండల కేంద్రంలో దళిత, బహుజన జేఏసీఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ బి.సుందర్ రావు, మండల విద్యాశాఖ అధికారి వై. దుర్గారావు, దళి త, బహుజన జేఏసీ నేతలు మజ్జి. గణపతి, మజ్జిగ గణపతి రావులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోసామాజిక మార్పు కోసం జ్యోతిరావు పూలే ఎన్నోఉద్యమాలు, పోరాటలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి గౌరీ శంకర్రావు, శ్రీనివాసరావు, శంకర్రావు, జయలక్ష్మి,సింహాచలం తదితరులు హాజరయ్యారు.

చీపురుపల్లి : నేటి యువత పూలే ఆశయాలును ఆదర్శం గా తీసుకోవాలని చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లిలో మంగళవారం పూలే జయంతి సందర్భంగా పూలే విగ్రహం వద్ద నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ సమాజంలో మహిళల చదువు కోసం మొట్టమొదటి పాఠశాల నిర్మించింది మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమం లో పైల బలరాం, రౌతు కాము నాయుడు, వెన్నె సన్యాసి నాయుడు, తిరుమల రాజు కిరణ్ కుమార్ రాజు,దన్నాన రామ చంద్రుడు, తాడ్డే సన్యాసి నాయుడు,చనమల మహేష్, సారేపాక సురేష్ బాబు,రెడ్డి గోవింద,మహంతి రమణ మూర్తి,గవిడి నాగరాజు, అరతి సాహు, సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : కులం పేరుతో తరతరాలుగా, అన్ని రకాలుగా అణిచివేతకు గురైన దళిత, బడుగు, బలహీన వర్గాలు ప్రజలకు ఆత్మస్థైర్యం కలిగించి వారి హక్కులకోసం పోరాడి , సాధికారత కల్పనకు కృషి చేసిననిగొప్ప సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ గోవిందరావు పూలే అని నారాయనప్ప వలస పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు అన్నారు.మంగళ వారం పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గొప్ప సంస్కర్త పూలే 196 వ జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. రోటరీ అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా, ఉద్యమ కారునిగా, సంఘ సేవకుడిగా పూలే దేశంలో కుల వివక్షతకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన ,అంటరాని ప్రజల హక్కుల సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన గొప్ప ఉద్యమ నేత పూలే అని అన్నారు. మహిళా సాధికారితకు బీజం వేసిన మహనీయులు మహాత్మా పూలే, సావిత్రి బాయ్ పూలే దంపతులను స్మరించుకోవటం సమాజ బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భానుప్రకాష్, శ్రీనివాస రావు, మురళి, మహేష్, రామ చంద్ర రావు విద్యార్థులు పాల్గొన్నారు

విజయనగరం క్రైమ్ : సమ సమాజ అభివృద్ధి కోసం, స్త్రీ విద్య కోసం పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలేనీ, దేశ స్వాతంత్రం కోసం భర్త అడుగుజాడల్లో నడిచిన మహనీయురాలు కస్తూరిబా గాంధీని గుండాలపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదాడ నాగరాజు, తమన్నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొడ్డేపల్లి రామకృష్ణారావులు అన్నారు.తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం మండలం, గుండాలపేట గ్రామంలో స్వాతంత్ర్య సమర యోధురాలు కస్తూరిబాయ్ గాంధీ 154 వ జయంతి, మహాత్మా జ్యోతిరావు పూలే 196 వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరిబా, పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ముందుగా వారి చిత్రపటాలకు పూలతో నివాళులు అర్పించడమైనది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ ఉపాధ్యాయని విసిని సరస్వతి, కంది రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకొండ : ప్రజలకు ఆదర్శ ప్రాయుడు, మహాత్మ జ్యోతిరావ్‌పూలే అని ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బి. కృష్ణమూర్తి పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావ్‌పూలే 197వ జయంతి వేడుకలు స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయ ఆవరణంలో కార్మికులతో కలిసి నిర్వహించారు. ముందుగా జ్యోతిరావ్‌పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రధానంగా భారతీయ నారీ మణి వ్యవస్థకు పటిష్టమైన పునాదులు వేసి స్త్రీ లోకానికి గౌరవించే విధంగా సంస్కరణలు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రతీఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు వి. వెంకటరమణ, ఎం. వెంట సూర్య నారాయణ, టి. గౌరీశ్వరరావు, కె. విజయ బాబు, రమేష్ నాయుడు, కె.వెంకటరమణ, ఎం.కృష్ణారావు, కె. సీతారాం, చిరంజీవి, రాజాబాబు, ఐ. రమణ, పైడి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి : ఈ రోజు చీపురుపల్లి లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు), విజయనగరం జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, చీపురుపల్లి మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వలిరెడ్డి శ్రీనువాస నాయుడు, ఇప్పిలి తిరుమల, పనస అప్పారావు, గెరీడ రామదాసు, ముల్లు పైడిరాజు, కింతలి మధు, కర్ణపు అది, సూరు దుర్గారావు, రౌతు పైడిరాజు, దాలయ్య,కల్కి, మజ్జి శంకర్,పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సూర్యకుమారి తనదైన శైలితో సామాన్యులకు చేరువయ్యారు

ఆత్మీయ వీడ్కోలు సభలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా కలెక్టర్ గా ఎ. సూర్యకుమారి దాదాపు రెండు సంవత్సరాల పాటు ప్రశంసనీయమైన రీతిలో సేవలందించారని, తనదైన శైలితో సామాన్యులకు చేరువయ్యారని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పరిపాలనలో తనదైన మార్కు వేసుకున్నారని.. భవిష్యత్తులో వచ్చే అధికారులకు మార్గదర్శిగా నిలిచారని కితాబిచ్చారు. జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారిని ప్రత్యేకంగా సత్కరించారు. సభ్యులందరూ ఆమె ఆత్మీయ వీడ్కోలు పలికారు. పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆమెను దుశ్శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సభలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రసంగించారు. జిల్లా కలెక్టర్‌గా ఎ. సూర్యకుమారి జిల్లాకు ఎనలేని సేవలందించారని, నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై పరిపాలన సాగించారని పేర్కొన్నారు. సున్నిత మనస్కురాలైన ఆమె ముక్కు సూటిగా ఉండేవారని గుర్తు చేశారు. ప్రజాప్రయోజనం ఉందంటే ఎంత కష్టమైన పనినైనా చేసి పెట్టేవారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ తీసుకునే వారని, ప్రజా ప్రతినిధుల నుంచి వెళ్లిన సిఫార్సులకు సానుకూలంగా స్పందించేవారని ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ గుర్తు చేసుకున్నారు. డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర మాట్లాడుతూ కలెక్టర్ సూర్యకుమారి ప్రజా సమస్యలను సావధానంగా పరిష్కరించేవారని, రోడ్ల మరమ్మతుల విషయంలో, గిరిజన విశ్వవిద్యాయలం ఏర్పాటులో, కొఠియా గ్రామాల సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకొని తనదైన రీతిలో పాలన సాగించారని పేర్కొన్నారు.పంచాయతీ రాజ్ కమిషనర్ గా ఆమె పదోన్నతి పొందినందుకు సంతోషంగా ఉన్నప్పటికీ.. జిల్లా నుంచి బదిలీపై వెళ్లిపోతున్నందుకు మరో వక్క బాధగా కూడా ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఎన్నో క్లిష్టమైన సమస్యలను సునాయాసంగా పరిష్కరించేవారని గుర్తు చేశారు. అద్భుత పని తీరు ద్వారా జిల్లా ప్రజల అభిమానాలు, ఆప్యాయతలను సంపూర్ణంగా అందుకున్నారని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ రాకలో.. పనుల విషయంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఎన్నో విధాలుగా బొబ్బిలి ప్రాంతానికి సహాయ సహకారాలు అందించారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గుర్తు చేశారు. వినూత్నమైన రీతిలో సేవలందించి ప్రజా మన్నన పొందారని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చే వినతులపై సానుకూలంగా స్పందించేవారని చెప్పారు. పార్వతీపురం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సూర్యకుమారి కార్యదీక్ష, ప్రత్యేక ప్రణాళికా కలిగిన వ్యక్తి అని కితాబిచ్చారు. పరిపాలనాపరమైన అంశాల్లో తనకు ఎన్నో విధాలుగా సహకారం అందించారని, మార్గదర్శిగా నిలిచారని పేర్కొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విద్యావేత్త, పార్లమెంటు మాజీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి డా.బొత్స ఝాన్సీలక్ష్మి పుట్టిన రోజు వేడుకల్లో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతా రామరాజు జిల్లాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ ఇన్ చార్జ్ అవనాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డిసిఎంఎస్) ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతులు పాల్గొని, ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సీతం కాలేజీలో విద్యార్థుల సమక్షంలో ఝాన్సీ గారి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న అవనాపు విక్రమ్, భావన దంపతులు ఝాన్సీకి పూల మొక్కలు అందించి, కేక్ కట్ చేయించారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి
ఏపీ వ్య.కా.సం నేత డేగల

విశాలాంధ్ర - జామి : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేతనదారుల సమస్యలను పరిష్కరించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఎస్‌కోట డివిజన్ నేత డేగల అప్పలరాజు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేసారు. అనంతరం డేగల మాట్లాడుతూ గతంలో కేంద్రం బడ్జెట్‌కన్నా ఈసారి ఉపాధికి నిధులు తగ్గించాన్నారు. ఉపాధికూలీలు ఎన్ఎంఎంఎస్ విదానం కారణంగా రెండు పూటలా పనికి వెళ్లాల్సి వస్తోందని కానీ తగిన గిట్టుబాటు కూలీ రావడం లేదన్నారు. రెండుపూటలా పనికివెళుతున్న వారిలో పశువులు ఉన్నవారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామానికి దూరంగా చెరువులు ఉండడంతో పనికి కిలోమీటర్లు దూరం వెళ్లాల్సి వస్తోందన్నారు. వెంటనే ఉపాధికూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో లక్ష్మీపురం,జెడి. వలస గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలు,ఎ.పైడిరనాజు, చప్పసన్యాసి నాయుడు, జి. ముత్యాలు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఢిల్లీలో సీనియర్ న్యాయవాది వీరేంద్ర నర్వాల్ హత్యకు నిరసనగా రాష్ట్ర, జిల్లా న్యాయవాద సంఘాల పిలుపు మేరకు శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయ వాదులు విధులను మంగళవారం బహిష్కరించారు. న్యాయవాదులు నల్ల రిబ్బన్లు ధరించి కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అల్లు సత్యాజీ, కార్యదర్శి డబ్ల్యు.ఎన్.శర్మ తదితరులు మాట్లాడుతూ ఢిల్లీ న్యాయవాది వీరేంద్ర నర్వాల్ హత్య దారుణమని, ఇది కిరాతక చర్యగా అభివర్ణించారు. దోషులకు వెంటనే శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణమే రూపొందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జి.సూరిదేముడు, గేదెల ప్రకాష్, బి.త్రిమూర్తులు, వియ్యపు రమణ, వారాది ఈశ్వరరావు, టీవీఆర్ మూర్తి, ఆర్.సత్యనారాయణ, బి.సత్యనారాయణ, బి.వెంకటరావు, గేదెల కోమలి ప్రవీణ్, పిడిది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ స్థలంను పరిశీలించిన ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం పరిధిలోని వైకెఎం నగర్లో గల గిరిజన సహకార సంస్థ స్థలంను ఐటిడిఏ ప్రొజెక్టు అధికారి విష్ణు చరణ్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. జిసిసికు గల 26 సెంట్ల స్థలాన్ని పరిశీలించిన మీదట జిసిసి డివిజినల్ ఆఫీస్, బ్రాంచ్ ఆఫీస్, డీఆర్స్ గొడౌన్స్ నిమిత్తం ప్రతిపాదనలు జిసిసి ఎండి గారికి పంపమని ఆదేశించారు.పార్వతీపురం జిల్లాలో గిరిజనలు సేకరించే అటవీ ఫలశాయములు వేల్యూ ఆడిషన్ కింద తయారీచేసి, ఆఉత్పత్తులను బయట మార్కెట్లో అమ్మకం ద్వారా గిరిజనులకు గిట్టుబాటు అవుతుందని ఆయనకు వివరించారు. ప్రస్తుతము గిరిజనులు సేకరించే అన్ని అటవీవ్యవసాయ చిరు దాన్యాలుకు మంచి గిరాకీ ఉందని తెలిపారు. అందరు ఆర్గానిక్ ఉత్పత్తులనే వాడుతున్నారని, అందుకు తగ్గట్టుగా రిటైల్ మార్కెటింగ్ కౌంటర్లు ఏర్పాటుచేసి గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని అందుకు అవసమగు కౌంటర్లు ఏర్పాటు చేస్తామని గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్ తెలిపారు. జీసీసీ అభివృద్ధి కొరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొర, ప్రాజెక్ట్ ఆఫీసరుల సహాయ సహకారాలు కావాలన్నారు.

జాతీయ పార్టీగా గుర్తించడం హర్షణీయం

విశాలాంధ్ర -విజయనగరం క్రైమ్ : ఆమ్ ఆద్మీ పార్టీని జాతీయ పార్టీగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడం పట్ల ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయానంద్ హర్షం వ్యక్తం చేసారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ సభ్యులంతా మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పెట్టిన కేవలం పదేళ్లలోనే జాతీయ పార్టీగా అవతరించడం దేశ రాజకీయాల్లో సంచలనమని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్య, వైద్యం పై దృష్టి పెట్టి అద్భుతమైన ఫలితాలు తీసుకొచ్చిన మొట్టమొదటి ప్రభుత్వం ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ ప్రభుత్వమని తెలిపారు. ఈరోజు అన్ని పార్టీలు విద్య, వైద్యం కోసం మాట్లాడుతున్నాయంటే అది ఆప్ విజయమని అన్నారు. ఇటువంటి ఆమ్ ఆద్మీ పార్టీని అణచివేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా దేశప్రజల నమ్మకాన్ని వమ్ముకాకుండా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. కొట కన్వీనర్ ప్రతాప్ వర్మ, బి. శ్రీనివాస్, తిప్పాన కోటేశ్వరరావు, మహమ్మద్ నయీమ్, ప్రకాష్, సరోజినీ, కిలాని శ్రీను, శేఖర్, సన్యాసమ్మ పాల్గొన్నారు.

పాఠశాలకు మెగాఫోను వితరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం, తిమిడి హైస్కూలుకి అవసరమయిన మెగాఫోనును ఉపాధ్యాయులకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువనేత గొంప కృష్ణ వితరణగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నదాంట్లో కొంత సేవాభావంతో వితరణ కార్యక్రమాలు చేయాలనే తపన అందరిలో ఉండాలని సూచించారు. చిన్నారులను బాగా చదివించి ప్రయోజకులను చేయాలని, విద్యతోనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, నాయకులు లెంక శ్రీను, జుత్తాడ రామసత్యం, ఆదారి రమేష్, కోరుకొండ శ్రీనివాసరావు, మాదిబోయిన మంగరాజు, కిలపర్తి హరి, దండుపాటి ఎర్నాయుడు పాల్గొన్నారు.

మీరందరూ నాకు ఓటు వేసే వుంటారు
ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ప్రత్యేకాకర్షణగా నిలిచారు.ఎమ్మెల్సీగా ఎన్నికైన తరువాత ఆయన మంగళవారం జరిగిన పరిషత్ సమావేశంలో తొలిసారిగా పాల్గొన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు ఎమ్మెల్సీని పరిచయం చేసుకోవాల్సిందిగా కోరారు. పరిచయ సందర్భంలో ఆయన మీలో చాలా మంది నాకు ఓటు వేసే వుంటారనడంతో సమావేశ మందిరం నవ్వులతో నిండిపోయింది.ఆహ్లాదకర వాతావరణం లో ఎమ్మెల్సీ పరిచయం జరిగింది. జెడ్పిసమావేశంలో ఆయన మాత్రమే టిడిపికి చెందినవారు కావడం విశేషం.ఇంతవరకు వున్నపరిషత్ సభ్యులంతా వైసైపికు చెందినవారే.

మాజీ ఎంపీ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదానం

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : మాజీ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి పుట్టినరోజున పురస్కరించుకొని మంగళవారం విజయనగరం యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామస్ మాట్లాడుతూ వేసవిలో తలెత్తే రక్త నిల్వలు కొరతను దృష్టిలో పెట్టుకుని మాజీ ఎంపీ ఝాన్సీ పుట్టినరోజును ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది తెలిపారు. ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని తెలియజేశారు. రక్తదానం మహాదానమని, ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న వారికి రక్తదానం చేస్తే ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని విజయ బ్లడ్ బ్యాంక్ కి అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయి కుమార్, రాయల్ క్యాబ్స్ శరత్, విజయ్, రఘు, వినయ్, వికాస్, రాజు, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ తదితరులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజే నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : ఏపీయూ డబ్ల్యూజే అనుబంధ సంస్థ అయిన విజయ నగరం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రయాగుల పైడిరాజు కార్యదర్శిగా ఏ నరసింహులు ఎంపికయ్యారు. మంగళ వారం ఏపీడబ్ల్యూజే కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక జరిగింది ఆర్గనైజర్ కార్యదర్శిగా వి భాను ప్రసాద్ తో పాటు మరో 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా భరద్వాజ్ చక్రవర్తిని వ్యవహరిస్తారు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పీ అప్పారావు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు వేదుల సత్యనారాయణ సీనియర్ జర్నలిస్టులు జీవి ప్రసాద్, ఎలిసెట్ సురేష్ కుమార్, వివిఎంకే లక్ష్మణరావు ,వైఎస్ పంతులు, టి.రాధాకృష్ణ జి త్రినాథ్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఏపీడబ్ల్యూజే అనుబంధ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియాను అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జర్నలిస్టులు అభినందించారు.

సీతం కళాశాలలో "గ్రామరథాన్" రెండవ రోజు కార్యశాల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రామరథాన్ లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన సదస్సులో ఎల్.ఇ.డబ్ల్యూ.ఎఫ్ అడ్మిన్ ఆర్.యు.నరసింహం మరియు సభ్యులు ఎస్.వి.కె. శేషాద్రి, ఎస్.వేణుగోపాల్, ఏ.లక్ష్మణరావు మొదలైన వారు పాల్గొన్నారు. ఆర్.యు. నరసిహం మాట్లాడుతూ భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాలను ఉదాహరణలతో వివరించారు. ఎస్.వి.కె.శేషాద్రి మాట్లాడుతూ ఆర్టికల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో విపులంగా వివరించారు. ఎస్.వేణుగోపాల్ మాట్లాడుతూ వాక్యాలు, ఉపవాక్యాలు, పదబంధాలును గూర్చి మరియు వాటిని ఏ విధంగా ఉపయోగించాలి అనేది ఉదాహరణలతో విద్యార్థులకు తెలియపరిచారు. ఏ.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ సముచ్ఛయము మరియు వాక్యాల సంధిలో సముచ్ఛయమును ఏ విధంగా ఉపయోగిస్తాము అనేది వివరించారు. సాధారణ, ద్వంద్వ,సంక్లిష్ట వాక్యాలు మరియు వాటి యొక్క అనువాదాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్. మజ్జి శశి భూషణ్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, ఆంగ్ల అధ్యాపకులు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఎస్వీడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర - పార్వతీపురం : స్థానిక శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు (బుదవారం) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఇంటర్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రసిద్ధి గాంచిన అరబిందో ఫార్మా కంపెనీలో దాదాపు వివిధ రకాలకు చెందిన 275 ఉద్యోగాలు కోసం ఇంటర్యూలను స్కిల్ డెవలప్మెంట్ అథారిటీ ఆద్వర్యంలో కంపెనీ ప్రతినిదులు విచ్చేసి నిర్వహణ చేస్తారని తెలిపారు.ఇంటర్, బిఎస్సీ కెమిస్ట్రీ, బి.ఫార్మసీ, మెకానికల్ డిప్లొమా కోర్సులు పూర్తి చేసినవారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను %www.apssdc.in% వెబ్ సైట్ నందు తప్పని సరిగా నమోదు చేసుకొని ఇంటర్యూకు హాజరు కావాలని కోరారు. అన్ని ధృవీకరణ పత్రాలు(ఒరిజినల్,నకలు)తోపాటు బయోడేటా, ఆధార్ కార్డు, ఫోటో తదితర ఆధారాలు తీసుకొని రావాలని కోరారు. మరిన్ని వివరాలకోసం జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ అధికారి యు.సాయి కుమార్ ను సంప్రదించాలని సూచించారు.

జగనన్న కాలనీ నిర్మాణాలు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పాలకొండ : పట్టణ పరిధిలో లుంబూరు గ్రామం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న జగనన్న కాలనీ నిర్మాణాలను వేగవంతం చేయాలని కమిషనర్ సర్వేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బాసూరువారి వీధి శివాలయంలో 10, 13, 18 వార్డులకు సంబంధించి జగనన్న కాలనీ నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలైన వారికి జగనన్న కాలనీ నిర్మాణాలు ఇవ్వడం జరిగిందని, కాలనీలు వేగవంతంగా నిర్మాణాలు చేపట్టి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టను పెంపొందించే విధంగా ప్రతీఒక్కరూ తోడ్పాడాలని కోరారు. హౌసింగ్ బిల్లులు త్వరితగతిన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని ఏఈ మాధవరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు కె.మోహనరావు, బి. కాంతారావు, వైసీపీ నాయకులు చిన్నంనాయుడు, సచివాలయ సిబ్బంది శివకృష్ణ, వాసుదేవరావు, రవళి, మూడు వార్డుల పరిధిలో గల లబ్దిదారులు పాల్గొన్నారు.

గ్రంధాలయానికి పుస్తకాలు బహుకరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పట్టణంలో గల శాఖా గ్రంథాలయానికి ఎస్.కోటకు చెందిన జాబిలి క్రరీ పాయింట్ యజమాని దొడ్డి త్రినాథ్, విద్యార్థులు నిరుద్యోగుల పోటీ పరిక్షలకు ఉపయోగపడే సుమారు రూ. 3,500 విలువగల పుస్తకములను బహుమతిగా అందించారని శాఖా గ్రంధాలయ అధికారి దామోదర శ్రీధర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకములను అందించిన దొడ్డి త్రినాథ్‌కు శాఖ గ్రంథాలయ అధికారి, గ్రంధాలయ పాఠకులు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు చేయడం అభినందనీయం

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : నగరంలో అన్నార్తుల ఆకలిని తీర్చే ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు కావడం అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.శ్రీరాముల నాయుడు అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంకును మంగళవారం ఆయన పరిశీలించారు. అన్నదాన కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనే స్వయంగా పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సలహాలు సూచనలతో నగరంలో ఐదు ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు కావడం సంతోషదాయకమన్నారు. పేదలు, అన్నార్తులకు ఫుడ్ బ్యాంకులు ద్వారా ఆహారాన్ని సమకూర్చడం స్ఫూర్తిదాయకమన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిరాటంకంగా అన్నదాన కార్యక్రమం జరగడం పేదలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరికొన్ని చోట్ల ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు అయితే మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వైసీపీ నగర అధ్యక్షులు ఆశపు వేణు మాట్లాడుతూ నగరంలో ఏర్పాటైన ఐదు ఫుడ్ బ్యాంకులు ద్వారా రోజు 800 మంది వరకు పేదలకు ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంకులు ద్వారా రోజు 150 మంది వరకు ఆహారాన్ని సమకూరుస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ బ్యాంక్ నిర్వాహకులు ఇప్పిలి శ్రీనివాసరావు, సింహాద్రి శంకర్రావు, నామాల సర్వేశ్వరరావు, వేముల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్టార్ ఎక్స్ సిక్స్ మొక్కజొన్నతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - గజపతినగరం : స్టార్ ఎక్స్ సిక్స్ మొక్కజొన్నతో అధిక దిగుబడులు లభిస్తున్నాయని పాత శ్రీరంగరాజపురం గ్రామ సర్పంచ్ గిడిజాల కామునాయుడు అన్నారు మంగళవారం పాత శ్రీరంగరాజపురం గ్రామంలో జిపిఆర్ గ్రూపునకు చెందిన స్టార్ డీజే డీలర్ మిత్తిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో సంకరజాతి మొక్కజొన్న స్టార్ ఎక్స్ సిక్స్ ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించడంతోపాటు నాణ్యమైన పంట లభిస్తుందన్నారు ఈ సందర్భంగా అధిక దిగుబడులు సాధించిన ఐదుగురు రైతులు సర్పంచ్ కాము నాయుడు మాజీ సర్పంచ్ ఏనుగుల శ్రీనివాసరావు తో పాటు పలువురు రైతులుకు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పలు రైతులు పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్స కిట్‌ల అందజేత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆర్టీసి బస్సులో అవసరమైన ప్రాథమిక చికిత్స కిట్ లను అనిల్ నీరుకొండ (తగరపువలస) ఆసుపత్రి యాజమాన్యం విజయనగరం జిల్లా ఆర్టీసి డిపో అధికారి శ్రీనివాసరావుకు అందచేశారు. మొత్తం 230 ప్రధమ చికిత్స కిట్లను అందించిన అనంతరం ఆసుపత్రి జనరల్ మేనేజర్ వద్దాది గణేష్ మాట్లా డుతూ నిత్యం సామాన్య ప్రజలు ప్రయాణించే ఆర్టీసి బస్సులో అత్యవసర సమయాల్లో , ప్రధమ చికిత్స అవసరాన్ని గుర్తించి బస్సులో (ఆర్టీసి బస్సులో ఏర్పాటు చేసేందుకు ప్రధమ చికిత్స కిట్లను ఆర్టీసి అధికారులకు అందించామని ఈ సందర్భంగా జీఎం గణేష్ వెల్లడించారు. కార్యక్రమంలో అనిల్ నిరుకొండ (తగరపువలస) సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణం 5వ సచివాలయ పరిధిలో గల 10వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ వృద్ధులను మహిళలను పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు.అమ్మ ఒడి,వైయస్సార్ కాపు నేస్తం, ఆరోగ్యశ్రీ జగనన్న విద్యా దీవెన వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని వచ్చే ఎన్నికల్లో జగనన్నను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్యటించిన అనంతరం తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలను తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, 10వ వార్డు ఇంఛార్జ్ తుట్ట తిరుపతి, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి పుట్టినరోజు సందర్భంగాఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ఆమె ప్రసంగిస్తూ ఆధునిక కాలంలో రక్తదానం మృత సంజీవినితో సమాన మని, రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని ఆమె పిలుపునిచ్చారు. అలాగే రక్త దానము, దాతకు కూడా అధికాధిక ఆయువృద్ధిని కలిగించగలదని, నూతన రక్తము అభివృద్ధి కావడం ద్వారా తేజం కూడా కలిగించగలదని ఆమె పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 123 యూనిట్లు రక్తం సేకరించబడింది.ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ్ రావు, కళాశాల సిబ్బందియూ వన్మంది తమ శుభాకాంక్షలను డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మికి తెలియజేశారు. ఈ సందర్భంగా సత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. వినికిడి లోపం ఉన్న వారికి వినికిడి పరికరాలును, అవిటి వారికి చేయూత కర్రలు, హెచ్ఐవి బాధితులకు పౌష్టిక ఆహారం, పేదలకు వస్త్ర దానము మరియు సీతం కళాశాల ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో ప్రేమ సమాజం,కోట జంక్షన్,వివిధ ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

నాటుసారా దొంగలించారని దాడి

విశాలాంధ్ర - బెలగాం : నాటుసారా దొంగిలించారనే అనుమానంతో కొట్టడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన మంగళవారం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమరాడ మండలం గుమడ గ్రామానికి చెందిన బంగారి రాజేంద్ర బాబు కూలి పని చేసుకొని వుంటున్నాడు. మంగళవారం సాయంత్రం కల్లికోట గ్రామం కిశోర్ తోటలో రాగోలు చంద్రశేఖర్‌తో కలసి జీడి తోటలో జీడిపిక్కలు ఏరుతుండగా తన గ్రామ కులస్థుడైన బొత్స మధుసూధనరావు వచ్చి నేను దాచిన నాటుసారా కనిపించడం లేదు మీరే దొంగిలించారని అడగడంతో మాకు తెలియదని మేం తీయలేదని తెలిపారు. పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రాగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

ఆహార భద్రత చట్టంను పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం : ఆహార భద్రత చట్టంను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. మంగళ వారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆహార కమీషన్ ను ప్రత్యేక ధ్యేయంతో నియమించిందన్నారు. ఆహార చట్టంలోని ప్రతీ అంశం విధిగా అమలు జరగాలన్నారు. ప్రభుత్వం విద్యపై అమితమైన ప్రేమ కలిగివుందన్నారు. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీలలో అందిస్తున్న పౌష్టికాహారం, వసతిగృహాల్లో ఆహార పదార్థాలు సక్రమంగా అమలు చేసి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాధ్యత వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో రాగి జావను కూడా చేర్చి విద్యార్థులకు మరింత పౌష్టిక ఆహారం అందాలని ప్రభుత్వం ఆలోచించిందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో లోపాలు సరిచేసి మంచిఆహారం అందించుటకు శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల వసతి గృహాల్లో ఆహారం అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మెనూ విధిగా అమలు చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విద్యారంగం అంటే అమితమైన ప్రేమ ఉందన్నారు. పేద వర్గాలపిల్లలు విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాదీవెన వంటి బృహత్తర పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. పథకాల అమలను క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు జరగాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కేతీరెడ్డి విజయగౌరీ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి బి.సూర్యనారాయణ, ఇన్ ఛార్జ్ జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి పి. శశిధర కుమార్, జీసిసి డివిజనల్ మేనేజర్ వి.మహేంద్ర కుమార్, విద్యా శాఖ సహాయ సంచాలకులు ఎం.ఇ.రమాజ్యోతి, సీతానగరం మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు, ఆహార భద్రత అధికారి పోదూరి వెంకటరమణ, కొమరాడ సిడిపి ఓ సుగుణకుమారి, భద్రగిరి సిడిపిఒ సి.హెచ్. సుశీల, పార్వతీపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖ డిఐఓలకు రీ ఓరియంటేషన్ వర్క్ షాప్

విశాలాంధ్ర - బెలగాం : వ్యాధినిరోధక టీకాలు, సార్వత్రిక టీకా కార్యక్రమం,టీకాల ద్వారా నివారించదగిన వ్యాధుల అంశాలపై వైద్యారోగ్యశాఖ ఇమ్యునైజేషన్ అధికారులకు (డిఐఒ) విజయవాడలో నిర్వహించిన రీ ఓరియంటేషన్ వర్క్ షాప్ సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల టీకాల నిర్వహణను మరింతగా బలోపేతం చేసేందుకు, తద్వారా లక్ష్యాలను సాధించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఇమ్యునైజేషన్ కు సంబంధించిన రాష్ట్ర స్థాయి అధికారులు, డబ్ల్యూహెచ్ఒ బృందం రెండు రోజులు శిక్షణ ద్వారా వివరించారని తెలిపారు. ప్రతి నెలకు సంబందించిన టీకా కార్యక్రమాల నిర్వహణ, ముందస్తు ప్రణాళికను ఖచ్చితంగా సిద్ధం చేసుకోవాలని చెపుతూ ఈ ప్లాన్ లో ఉండే మొత్తం ఫార్మాట్ లను వివరించారన్నారు. ఈ ప్రకారమే నిర్దేశించిన ప్రాంతంలో సెషన్స్ నిర్వహించాలని సూచించారని, ముఖ్యంగా హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి పిల్లకు టీకాలు పూర్తి స్థాయిలో టీకాలు వేయడం జరిగిందా అని పర్యవేక్షించాలని అటువంటి ప్రాంతాలైన వలస కార్మికుల నివాసం, వాహనాలు వెళ్లలేని మారుమూల ప్రాంతాలు, గిరిశిఖర గ్రామాలు,ఇటుక బట్టీ కార్మికులు, సంచార జీవనం గడిపేవారు, మురికివాడ ప్రాంతాల్లో టీకా వేయబడని పిల్లలను గుర్తించి వెంటనే అవసరమైన టీకా వేయాలని అన్నారన్నారు. అదే విధంగా టీకా కార్యక్రమ ప్రగతి నివేదికలకు సంబంధించిన హెచ్ఎంఐఎస్, ఆర్.సి.హెచ్ పోర్టల్స్‌ను వివరించారన్నారు. గ్రామ, మండల, పట్టణ స్థాయిలో టీకాల ఆవశ్యకతను, అవి నివారించే వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారన్నారు.